నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | ADILABAD | పేజీలు : 8 PAGES




**యువ బలం :** దస్తురాబాద్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

# జన హోరు ప్రచార జోరు

..8లో

## దూకుడు పెంచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు

- ఇంటింటికీ వెళ్తున్న శ్రేణులు
- ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోపై చర్చ
- కారు గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థన
- కేసీఆర్‌నే సీఎం చేసుకుందామంటూ పిలుపు



**విజయ తిలకం :** ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డికి బొట్టు పెడుతున్న మహిళ



**గెలుపు మనదే:** నేరడిగొండ: తేజాపూర్‌లో వృద్ధురాలితో కలిసి విక్టరీ చూపుతున్నజాదవ్ అనిల్



**అవ్వా.. ఓటెయ్యాలే:** బేల మండలంలో వృద్ధురాలితో జోగు రామన్న




**మా వంతు సాయం :** నిర్మల్ అర్బన్ : గాజులపేటలో నిర్మల్ అభ్యర్థి ఇంద్రకరణ్ రెడ్డికి కిడ్డీ బ్యాంక్‌లోని డబ్బులు అందజేస్తున్న చిన్నారులు

**పల్లెల్లో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది.** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. సమావేశాలు, సభలు, రోడ్‌షోలతో దూసుకెళ్తుండగా, ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. కాంగ్రెస్, బీజేపీల కట్టు కథలను నమ్మి మోసపో వద్దని.. బీఆర్ఎస్ చేపట్టిన పదేళ్ల ప్రగతిని చూసి జై కొట్టాలని పిలుపునిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ నియోజకవర్గంలోని తానూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలోని బేల, జైనథ్ మండలాల్లో ఆదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి జోగు రామన్న, తాంసి, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాల్లో బోథ్ నియోజకవర్గ అభ్యర్థి అనిల్ జాదవ్, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్ ప్రచారం నిర్వహించారు.

## ఎనిమిది నియోజకవర్గాల్లో 38 నామినేషన్ల తిరస్కరణ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని** ఎనిమిది నియోజకవర్గాల్లో 38 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. బోథ్ నియోజకవర్గం నుంచి 13 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఒక్కటి.. ఖానాపూర్‌లో 17 మందికి నాలుగు.. నిర్మల్‌లో 21 మందికి ఏడు.. చెన్నూర్‌లో 30 మందికి ఆరు, బెల్లంపల్లిలో 25 మందికి తొమ్మిది.. మంచిర్యాలలో 25 మందికి మూడు.. సిర్పూర్(టీ) 33 మందికి ఐదు, ముథోల్‌లో 23 మంది నామినేషన్లు వేయగా మూడు తిరస్కరణకు గురయ్యాయి.

*- ఆదిలాబాద్, నవంబర్ 13(నమస్తే తెలంగాణ)*

# ఉచిత విద్యుత్.. స్వర్ణయుగం

**స్వరాష్ట్రంలో నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన కరెంటు**

..2లో

- ఐదున్నరేండ్లుగా సేద్యానికి త్రీఫేజ్ పవర్ సరఫరా
- పచ్చని పంటలతో కళకళలాడుతున్న భూములు
- ఉమ్మడి జిల్లాలో 1.43 లక్షల వ్యవసాయ కనెక్షన్లు



**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని** కాంగ్రెస్ పాలనలో కరెంటుకు కటకట. ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదో తెలిసేది కాదు. అరకొరగా విద్యుత్ ఇవ్వడంతో నీరు రాక, మడి పారేది కాదు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే వారు. పొలంలోనే విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన సందర్భాలు కోకొల్లలు. రాత్రిళ్లు మోటర్ పెట్టడానికి పోతే విష పురుగులు కాటేసి చనిపోయిన వారు. నెర్రలు వారిన నేలలను చూసి పురుగుల మందు తాగి, చెట్టుకు ఉరేసుకొని చనిపోయిన సందర్భాలు లెక్కలు మిక్కిలి. ఇటువంటి వాటిని చూసి చలించిన కేసీఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు. 2018 జనవరి 1 నుంచి ఇప్పటి వరకు నిరంతరాయంగా.. దాదాపు ఐదేండ్ల 11 నెలలుగా ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఫలితంగా సాగు పెరిగింది. దీనికి అనుగుణంగా దిగుబడి కూడా మూడింతలైంది. ప్రతి ఇల్లూ ధాన్యంతో సిరి, సంపదలతో కళకళలాడుతున్నది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు, మూడెకరాలు ఉన్న అన్నదాత కోటీశ్వరుడైండు. ఈ సందర్భంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుపై కథనం..

*- మంచిర్యాల, నవంబర్ 13(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*